

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 21 | జూన్ | 2025 | పేజీలు : 13




# గొల్లుమన్న వెలిశాల

మావోయిస్టు నేత గణేష్ కు కన్నీటి వీడ్కోలు

కడసారి చూపుకోసం తరలివచ్చిన అభిమానులు, స్నేహితులు

కన్నీటి వీడ్కోలు పలికిన గ్రామస్థులు

భారీ ర్యాలీతో కొనసాగిన అంతిమయాత్ర

కంటతడి పెట్టిన కళాకారులపాటలు

నివాళులర్పించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర... ఎమ్మెల్సీలు మధుసూదనా చారి తీన్మార్ మల్లన్న ప్రజా సంఘాల నేతలు

టేకుమట్ల, జూన్ 20 మేజర్ న్యూస్ సూర్య: వెలిశాల గ్రామం గొల్లుమంది మావోయిస్టు అగ్రనేత గణేష్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బంధువులు స్నేహితులు కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా అడవి ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు గాజర్ల రవి అలియాస్ గణేష్ కు కడసారి మిగతా 2లో..

## ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే పార్టీ ఊరుకోదు



కులం కార్డు అడ్డు పెట్టుకుని నచ్చినట్లు మాట్లాడుతామంటే కుదరదు

తాము ఈ పాపాలను ఎక్కువ కాలం మోయలేము

పార్టీ అధినాయకత్వం వెంటనే దృష్టి సారించాలి

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నాయిని క్యాంపు కార్యాలయంలో ఐదుగురు ఎమ్మెల్యేలు అత్యవసర భేటి

పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేయాలని నిర్ణయం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూన్ 20, మేజర్ న్యూస్, ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే పార్టీ ఊరుకోదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్సీ మిగతా 2లో..

## భద్రకాళి అమ్మవారి బోనాలు తాత్కాలికంగా వాయిదా

దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



సూర్య ఉమ్మడి బ్యూరో వరంగల్, జూన్ 20, మేజర్ న్యూస్ సూర్య: ప్రతిష్టాత్మకంగా వరంగల్ భద్రకాళి అమ్మవారికి బోనాలు నిర్వహించేందుకు గతంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. అయితే, ఇటీవల భద్రకాళి బోనాలకి సంబంధించి కొంతమంది నుంచి అభ్యంతరాలు వెలువడిన నేపథ్యంలో, పలు మాధ్యమాల్లో ఈ విషయంపై మిగతా 2లో..

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలి

మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్

దిశా సమావేశానికి హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కు డా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



7 లో





4 లో

## జిల్లా కోర్టులో బాంబు కలకలం

అగంతకుని కాల్ తో అప్రమత్తం

సీజ్ కోర్టు ప్రాపర్టీ డిటోనేటర్లు గుర్తింపు



## మల్హర్ అడవుల్లో పులి సంచారం..!

భయాందోళనకు గురవుతున్న ప్రజలు

జాడ కోసం అటవీ శాఖ అధికారుల అన్వేషణ

2 లో



## ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే

# పార్టీ ఊరుకోదు

మొదటి పేజీ తరువాయి..

కొండా ముర శీధర్ రావు వ్యాఖ్యల నేపథ్యంలో శుక్రవారం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య , కుడా చైర్మన్ ఇనగాల, ఎర్రబెల్లి స్వర్ణలు హాజరైన్నారు. సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం నాయి ని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నోటికొచ్చినట్లుగా ఏది పడితే అది మాట్లాడితే పార్టీ చూస్తూ ఊరుకోదని అన్నారు. కులం కార్డు అడ్డు పెట్టుకొని నచ్చినట్లుగా మాట్లాడుతామంటే కుదరదని, అలా చేస్తే పాపాలు పోతాయా అంటూ ప్రశ్నించారు. ఇలా అడ్డ గోలుగా రోడ్ల పై మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు. ఈ పాపాలను తాము ఎక్కువ కాలం యోయలేమని స్పష్టం చేశారు. పార్టీ అధినాయకత్వం ఈ అంశంపై వెంటనే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రతి నియోజకవర్గంలో గొడవ పెట్టాలని చూస్తున్నారని తాడో పేడో తేల్చాల్సిందేనని అన్నారు.పార్టీకి నష్టం కలుగుతుంటే తమకు బాధ కలుగుతుందని పేర్కొన్నారు. అందరం కలిసి అధిష్టానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారి

## బోనాలు తాత్కాలికంగా వాయిదా

మొదటి పేజీ తరువాయి..



తప్పుడు వార్తలు ప్రచురితమైన దృష్ట్యా, ఈ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయాలని అనుకున్నట్టు స్పష్టం చేశారు. ప్రస్తుతం స్థానికంగా నెలకొన్న రాజకీయ విభేదాలను పవిత్రమైన అమ్మవారికి ముడిపెట్టి కొంత మంది ఉద్దేశపూరితంగా ఇబ్బందులు సృష్టిస్తారమో అని ఈ కార్యక్రమంలోకి అసాంఘిక శక్తులను ప్రేరేపించి గొడవలు సృష్టిస్తారన్న అనుమానంతో తాత్కాలికంగా బోనాలు నిర్వహణ రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. కాగా, భద్రకాళి అమ్మవారి టెంపుల్ పరిధిలో శాఖాహార బోనాలే ఉంటాయని స్థానిక ఈఓ, వేదపండితులు, ప్రభుత్వం పలుమార్లు పునర్ఘాటించారని అన్నారు. ఆగమ శాస్త్రం ప్రకారమే, వేద పండితుల నిర్ణయం మేరకు భద్రకాళి టెంపుల్ లో నిర్వహించాలని అనుకున్నమాన్నారు. అయితే కొంతమంది మాంసాహారంతో బోనాలు నిర్వహిస్తున్నట్టు చెప్పడంతో ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్ళాయని చెప్పారు. రాజకీయాల కోసం భక్తుల మనస్సుల్లో తప్పుడు భావాలు నింపడం సహేతుకం కాదన్నారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి సురేఖ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. 22వ తారీఖు భద్రకాళి అమ్మవారి టెంపుల్ లో నిర్వహించాలన్న బోనాలను తాత్కాలికంగా రద్దు చేయాలని భావించినట్టు వివరించారు. స్థానిక ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకి ఎటువంటి ఇబ్బందులు కలగొద్దని ఈ నిర్ణయం తీసుకున్నామని, భద్రకాళి అమ్మవారి బోనాల నిర్వహణపై సంప్రదింపులు జరిపిన అనంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రకటించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా భక్తులకు తెలియ జేయ దలచినది అమ్మవారి పట్ల నిష్కల్మషమైన భక్తి, సంప్రదాయాల పరిరక్షణ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. కొంతమంది ప్రచారం చేసిన సమాచారం వల్ల ఏర్పడిన అపోహలకు తావులేదన్నారు. భద్రకాళి అమ్మవారి విశిష్టతను పెంపొందించేందుకు, ప్రభుత్వం వేద పండితుల సలహా మేరకు, ప్రజాప్రతినిధుల సూచనల ఆధారంగా తగిన సమయంలో బోనాలను వైభవంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉందన్నారు.

# గొల్లుమన్న వెలిశాల

మొదటి పేజీ తరువాయి..

అభిమానులు, ప్రజా సంఘాలు, బంధుమిత్రులు కన్నీటి వీడుకోలు పలికారు. గణేష్ కు అంతిమ వీడుకోలు పలికేందుకు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్ర, ఒరిస్సా, మహారాష్ట్రలకు చెందిన ప్రజాసంఘాల నాయకులు, ప్రముఖులు, కళాకారులు వెలిశాల గ్రామానికి చేరుకోవడంతో వెలిశాల గ్రామం జనసముద్రంగా మారింది. గణేష్ పార్థివదేహానికి పూలమాలవేసి చివరిసారి నివాళులర్పించారు. అంతిమయాత్రలో విప్లవ గీతాలు, విప్లవ నినాదాలతో విప్లవ పోరుగడ్డ వెలిశాల దద్దరిల్లింది.విప్లవ యోధుడికి అడుగడుగునా జోహార్లు అర్పించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



ఎమ్మెల్సీలు మధుసూదనాచారి తీన్మార్ మల్లన్నలు గాజర్ల రవి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ నేత గాజర్ల రవి సోదరుడు మాజీ మావోయిస్టు నేత, ప్రస్తుత అధికార పార్టీ పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకొని ఓదార్చారు. అంతిమయాత్రలో ప్రజా సంఘాల నాయకులు, కవులు కళాకారులు, అమరవీరుల ఆత్మీయ బంధుమిత్రుల



సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అంజమ్మ, ఉపాధ్యక్షురాలు శాంతి, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కామర గట్టయ్య, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మల్హార్ అడవుల్లో పులి సంచారం..!

## భయాందోళనకు గురవుతున్న ప్రజలు

## జాడ కోసం అటవీ శాఖ అధికారుల అన్వేషణ

మల్హార్, జూన్ 20 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలం తాడిచర్ల అటవీ ప్రాంతంలో పెద్ద పులి సంచారంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వామ్మో పులి అంటూ జంకుతున్నారు. ఎడ్లపల్లి గ్రామానికి చెందిన గుర్రం రాజయ్య కు చెందిన ఆవు పై పెద్ద పులి దాడి చేసిన సంఘటన శుక్రవారం వెలుగులోకి రావడంతో సంచలనంగా మారింది. ఆవు ఎప్పటి మాదిరిగానే మేత కోసం అడవికి వెళ్లగా అడవిలో పులి దాడి చేసి ఆవును చంపేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న కొయ్యూరు అటవీ శాఖ అధికారి రాజేశ్వర్ రావు తో కలిసి సిసిఎఫ్ఓ ప్రభాకర్ రెడ్డి, డిఎఫ్ఓ నవీన్ రెడ్డి లు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి పులికి పాద ముద్రలు గుర్తించి ఆవు ను చంపింది పులి అని నిర్ధారించారు. పులి ఎటువైపు వెల్లిందో తెలుసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పులి పాద ముద్రలు గుర్తించి జాడ కోసం ట్రాప్ కెమెరాలు





అమర్చి అన్వేషణ ప్రారంభించారు. తాడిచర్ల అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తుందన్న వార్త ధావనంల వ్యాపించడంతో కొయ్యూరు, రుద్రారం, కిషన్రావుపల్లీ, పెద్దతూాడ్ల, శాత్రజ్ పల్లె, తాడిచర్ల గ్రామాల ప్రజలు బిక్కుమంటున్న పరిస్థితి నెలకొంది. పులి సంచారంతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు సూచించారు. పశువుల కాపరులు, ప్రజలు అటవీ ప్రాంతంలోకి వెల్లవద్దని పులి అనవాలు కనిపిస్తే సమాచారం అందించాలని తెలిపారు.

# గంజాయి, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

### జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 20, మేజర్ న్యూస్ సూర్య: గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, వాటి భారీన పడి భావి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ మాట్లాడుతూ డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచానికి సామాజిక సమస్యగా పరిణమించిందన్నారు. దేశ అభివృద్ధిలో చోదక శక్తిగా నిలిచే యువత డ్రగ్స్, ఆల్కహాల్, మాదక ద్రవ్యాల మత్తులో చిక్కుకొని తమ శక్తి సామర్థ్యాలు నిర్వీర్యం చేసుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ మాదక ద్రవ్యాల దుర్వినియోగంతో యువత వినాశనకరంగా మారుతుందని, యువతపై ఉన్న ఆశలు, ఆకాంక్షలు కన్న కలలు విచ్ఛిన్నమై కుటుంబాలలో ఆనందకరమైన జీవితానికి అవరోధం కావడం శోచనీయమన్నారు. ఐరాస ప్రపంచ డ్రగ్స్ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరపాలని 1987 నుండి ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం అరికట్టేందుకు సభ్యదేశాల ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీచేస్తూ మాదక ద్రవ్యాల మహమ్మారికి వ్యతిరేకంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం, రవాణా వల్ల ఏర్పడే దుష్ఫలితాల పట్ల ప్రజలకు పౌర సమాజానికి అవగాహన చైతన్యం కలిగించడం ముఖ్య ఉద్దేశమన్నారు. జూన్ 26 న నిర్వహించే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక అవగాహన వారోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అందుకు గాను సమావేశాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో మాధక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక అవగాహన వారోత్సవాలు అనగా నేటి నుండి ఈనెల 26 వరకు కార్యక్రమాల నిర్వహణ పై చర్చించారు. అందులో భాగంగా మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక అవగాహన జిల్లా కమిటీ సభ్యులు పోస్టర్ ను ఆవిష్కరించారు. సమావేశంలో పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, నార్కోటిక్స్ డిఎస్పి సైదులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, సామాజిక కార్యకర్త ఈవి. శ్రీనివాసరావు, ఎఫ్ ఆర్ ఓ రవికృష్ణ, హోప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆచార్య, హెల్పింగ్ హ్యాండ్ డి అడిక్షన్ కేంద్రం రాము, తదితరులు పాల్గొన్నారు.






## 108 102 వాహనాలు ఆకస్మిక తనిఖీ



వెంకటాపురంనూగూరు జూన్ 20 సూర్య మేజర్ న్యూస్ : వెంకటాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాలలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నదీర్ వరంగల్ జిల్లా ఇన్చార్జి లక్ష్మణ్ ములుగు జిల్లా ఇన్చార్జ రాజ్ కుమార్ 108 102 వాహనాలు ఆకస్మిక తనిఖీ రికార్డులు పరిశీలించడం జరిగింది 108 వాహనం కూడా తనిఖీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వెంకటాపురం ఈఎంటి రాజ్యలక్ష్మి పైలెట్ కుమార్, రాధాస్వామి. 102 కెప్టెన్ వెంకటేష్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

### డి.ఎస్.పి ని మర్యాదపూర్వకంగా కలిసిన యూత్ నాయకులు




కాటారం, జూన్ 20, మేజర్ సూర్య న్యూస్: భూపాలపల్లి జిల్లా కాటారం డిఎస్పీగా నూతన బాధ్యతలు స్వీకరించిన సూర్యనారాయణ కాటా రం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జిల్లెల ఓదెల్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గంగారం గ్రామంలో అనేక ప్రమాద సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో నాలుగు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుచేసి ప్రమాదాల నివారణ అరికట్టాలని, గంగారం మోడల్ స్కూల్ పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రం ద్వారా కోరారు. డీఎస్పీ సానుకూలంగా స్పందించినట్లు జిల్లెల ఓదెల్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి రెడ్డి, నీలాల అనిష్, సోను, మెడల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల సాకారం

### పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు

### మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి

తొర్రూర్ జూన్ 20 మేజర్ న్యూస్ (సూర్య) : ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల సాకారం అవుతుందని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరు మున్సిపల్ కార్యాలయంలో, కమిషనర్, పి శాంతి కుమార్ ఏర్పాటు చేసిన సమావేశంలో, ముఖ్య అతిథిగా పాల్గొని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు, పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి నేటి వరకు, ఎన్నో సంక్షేమ పథకాలను పేదల కోసం ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా పనిచేస్తుందన్నారు. దానిలో భాగంగానే మున్సిపల్ పరిధిలో 16 వార్డుల్లో 111 మంది లబ్ధిదారులను గుర్తించి, వారికి, ఇందిరా ఇండ్లల పట్టాలు అందించడం జరిగిందన్నారు. కావున ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యం చేయకుండా, సకాలంలో ఇండ్లను నిర్మించుకొని, సొంత ఇంటి కల, నెరవేర్చుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అధికారులు గానీ, అనధికారులు గాని ఎలాంటి అవకతవకలకు పాల్పడ్డా, ఎవర్నీ ఉపేక్షించమని ఆమె హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో, అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేకూరే విధంగా, కాంగ్రెస్ నాయకత్వం కలిసికట్టుగా పనిచేస్తున్నామన్నారు. పరిపాలనలో ఎన్ని అవంతరాలు ఎదురైనా, పేదలకు న్యాయం చేకూరే వరకు నిరంతరం పనిచేస్తామని, ఎవరు కూడా అధైర్య పడవద్దు అని, ఆమె పేర్కొన్నారు. మిగిలిన లబ్ధిదారులు కూడా త్వరలోనే రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లలో స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని, నిరుపేద కుటుంబాల అందరికీ ఇందిరమ్మ ఇండ్లను, మంజూరు చేస్తామని తెలిపారు. కావునఅన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కట్టుబడి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘనవిజయాన్ని అందించి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం చేకూర్చే విధంగా ప్రతి నాయకుడు కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, మునిసిపల్ మేనేజర్ కట్ట స్వామి వార్డ్ ఆఫీసర్ మురళి లావణ్య హెల్త్ అసిస్టెంట్ రాజు, మున్సిపల్ సిబ్బంది ఇందిరమ్మ కమిటీ సభ్యులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.









## రైతు ఖాతాల్లోకి భరోసా డబ్బులు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 20 మేజర్ న్యూస్: వానకాలం సాగును పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో 1,09,034 మంది రైతులకు 114 కోట్ల 43 లక్షల 75 వేల 762 రూపాయలు నేరుగా రైతుల ఖాతాల్లో జమ అయినట్లు ఆయన తెలిపారు. ఈ నిధుల ద్వారా సాగు పనులను వేగవంతం చేయడానికి రైతులు సన్నద్ధమవుతున్నారన్నారు. రైతులు ఈ నిధులు తన ఖాతాలోకి చేరినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వం చూపుతున్న కృషికి రైతాంగం స్పందిస్తూ సాంత్వనను వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

## గిరిజన భవనంలో దశాబ్ది అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

### ప్రజలందరూ పాల్గొని విజయ వంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి జూన్ 20 (మేజర్ న్యూస్): గిరిజన భవనంలో దశాబ్ది అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలకు ప్రజలందరూ పాల్గొని విజయ వంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా కేంద్రంలో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఉదయం ఏడు గంటలకు జరగనున్నాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకలు గిరిజన భవనం ములుగులో జరుగుచున్నాయి. ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో అధికారులు, ప్రజలు, మీడియా ప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతిరోజు యోగా చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు సామూహికంగా యోగ ప్రాణాయామ మరియు మెడిటేషన్ కార్యక్రమాలు జరుగుతాయి. ఈ కార్యక్రమం ఆర్గనైజర్లు జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ (ఆయుష్) డాక్టర్ ఎన్ లీ చంద్ర, జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ సంధ్య, యోగ ఇన్స్ట్రక్టర్స్ శివకృష్ణ , హరిత, మానస పాల్గొననున్నారు.

## జిల్లా కోర్టులో బాంబు కలకలం

వరంగల్ లీగల్ :20 జూన్: మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కోర్టు ఆవరణలో బాంబు ఉందని ఓ అగంతకుడు ఫోన్ కాల్ చేయడంతో అప్రమత్తమైన పోలీసులు బాంబు స్క్వాడ్ తో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో హనుమకొండ మొదటి అదనపు సహాయ సెషన్స్ కోర్టు వద్ద ఓ కేసులో పోలీసులు స్వాధీనం చేసుకున్న( సీజ్డ్ కోర్టు ప్రాపర్టీ) డిటోనేటర్లు లభించడంతో న్యాయమూర్తి అనుమతితో పోలీసులు వాటిని తీసుకెళ్లారు. 2014లో ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ కేసులో పోలీసులు స్వాధీనం చేసుకున్న డిటోనేటర్లను కేసు విచారణలో భాగంగా గత నెలలో కోర్టులో భద్రపరిచారు. ఈ క్రమంలో సదరు కేసు విచారణ ముగిసిన అనంతరం కొట్టేసింది. కేసు ముగిసిన అనంతరం కోర్టు అనుమతితో పోలీసులు (సీజ్డ్ కోర్టు ప్రాపర్టీ) డినేటర్లను నిర్వీర్యం చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో పోలీసులు బాంబు స్క్వాడ్ తో ఓ అగంతకుని ఫోన్ కాల్ తో అప్రమత్తమై తనిఖీలు చేస్తున్న క్రమంలో హనుమకొండ మొదటి అదనపు సెషన్స్ న్యాయమూర్తి కోర్టు వద్ద డిటోనేటర్లను గుర్తించారు. విచారణలో కోర్టు ప్రాపర్టీగా గుర్తించిన అనంతరం కోర్టు అనుమతితో వాటిని తీసుకెళ్లారు.

# దాతల సహకారం అభినందనీయం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### పీడియాట్రిక్ విభాగంలో దాతలతో కలసి పరికరాలను ప్రారంభించిన కలెక్టర్



వరంగల్, జూన్ 20, మేజర్ న్యూస్ సూర్య: ఎంజీఎం ఆసుపత్రిలో పీడియాట్రిక్ విభాగానికి పరికరాలు అందించిన దాతల సహకారం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శుక్రవారం యంజీఎం ఆసుపత్రిలోని పీడియాట్రిక్ విభాగానికి బిలియన్ హార్ట్స్ బ్రీతింగ్ ఫౌండేషన్, జనప్రియ సంయుక్త ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద 60 లక్షల రూపాయల విలువ చేసే పీడియాట్రిక్ విభాగానికి అవసరమయ్యే ఎక్స్ రే, ఈసీజీ మెషిన్, పారా మానిటర్లు, డబుల్ సర్ఫేస్ ఫోటో థెరపీ వంటి13 వివిధ రకాల పరికరాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ తో పాటు పొరుగు రాష్ట్రాలైన ఛత్తీస్గఢ్ మధ్యప్రదేశ్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రభుత్వ మహాత్మా గాంధీ ఆసుపత్రిలో సిఎస్ఆర్ కింద దాతలు అందించిన పరికరాల వల్ల ఎన్ఐసీయూ, ఎస్ఎన్సియు పీడియాట్రిక్ విభాగాలు బలోపేతమై చిన్నారులకు మరింత మెరుగైన సేవలు అందించుటకు తోడ్పడుతాయని పేర్కొన్నారు. దాతలు ముందుకు వచ్చి మరింత ఉదారత వహించి ఆసుపత్రికి కావాల్సిన అవసరాలను కల్పించాలని కలెక్టర్ కోరారు. ఆసుపత్రి ద్వారా రోగులకు మరింత మెరుగైన సేవలు అందించుటకు గత సంవత్సరం కాలం నుండి తరచుగా తనిఖీలు చేస్తూ ఆసుపత్రి బలోపేతం, మెరుగుదలకు కృషి చేయడం జరుగుతున్నదని అన్నారు. అనంతరం ఎంజిఎం ఆసుపత్రి ఆధ్వర్యంలో దాతలకు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బిలియన్ హార్ట్స్ బ్రీతింగ్ ఫౌండేషన్ కంట్రీ హెడ్ సుధా జిజారియా, జనప్రియ ఛైర్మన్ రవీందర్ రెడ్డి, ఎండి సతీష్ కుమార్, ఎంజీఎం పర్యవేక్షకులు కిషోర్, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్ఎంఓ లు, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# బాలల సంరక్షణ కేంద్రాలు కనీస ప్రమాణాలు పాటించాలి

### 23 నుంచి బాలల సంరక్షణ కేంద్రాల తనిఖీ

### అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 20, మేజర్ న్యూ సూర్య: జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలు కనీస ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఏ .వెంకట రెడ్డి అన్నారు, శుక్రవారం కలెక్టరేట్ మినీకాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులతో సమన్వయ,సమీక్షా సమావేశం బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సీహెచ్ అవంతి అధ్యక్షత నిర్వహించారు.ఈ సందర్భంగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు ఆశ్రయం పొందుచున్న బాల బాలికలకు వసతి, భోజనం, విద్యా, వైద్యంతో పాటు సరైన వసతులు కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోబోయే చర్యల గురించి వివిధ శాఖల టోల్ ఫ్రీ నంబర్లను డిస్ప్లే చేయాలని సూచించారు. జూన్ 23 నుండి 30 వరకు వరకు జిల్లాలోని ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్ మరియు ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేయనున్నట్లు తెలిపారు.ఈ లోగా ఆయా సంస్థలు, కొత్తగా ఏర్పాటు చేయబోయే సంస్థలకు వారి కనీస ప్రమాణాలు సంతృప్తికరంగా ఉండాలని, లేనిచో ఇన్స్పెక్షన్ కమిటీ ఇచ్చే నివేదిక ప్రాతిపదికపై తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. సంస్థలకు సంబంధించిన భవనాల ఫిట్నెస్,వాటర్ ప్యూరిఫికేషన్,శానిటేషన్ సర్టిఫికెట్స్ సంబంధిత శాఖల నుండి తీసుకోవాలని, సీజన్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. చైల్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు మాట్లాడుతూ హెల్త్ ప్రొఫైల్స్ కు సంబంధించిన ఫార్మాట్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో రూపొందించి అన్ని సంస్థలు ఒకే విధంగా హెల్త్ ప్రొఫైల్స్ నిర్వహించుటకు సులువుగా ఉండే విధంగా తగు చర్యలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖల సూచనలతో రూపొందించుకొని అందుబాటులో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బాలల సంరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల అధికారులకు సమాచారం అందించి బాలల సంరక్షణ కేంద్రాల బాల బాలికలకు హెల్త్ ప్రొఫైల్ నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు.కార్యక్రమంలో బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సీహెచ్ అవంతి, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక,శిశు గృహ ఇన్చార్జి మేనేజర్ ఏ మాధవి, జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, సిస్టర్ జెస్సీ సిరియాక్, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు



# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జూన్ 20, మేజర్ న్యూస్ సూర్య: ఎంజీఎం దవాఖానలో రోగులకుమెరుగైన వైద్య సేవలు అందించుటకు కృషి చేయాలని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించి ఐసీసీయు, పిడియా ట్రిక్స్, జనరల్, ఓపి, పేషేంట్ అటెండెంట్స్ నిరీక్షణ గది, తదితర విభాగాల ను పరిశీలించారు.దవాఖానల్లో మౌలిక వసతులు, మందుల నిల్వాలు, రోగులకు అందుతున్న వైద్య సేవలపై సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్, ఆర్ఎంవో లను అడిగి తెలుసు కున్నారు. సుమారు మూడు గంటల పాటు ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్య అధికారులతో క్షేత్ర స్థాయిలో కలియ తిరిగి ఆసుపత్రి పరిసరాలు, పారిశుద్ధ్యం పరిశీలించి సమస్యలు తెలుసుకొని పరిష్కరణకు తగు సూచనలు చేశారు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న క్యాంటీన్ ను ఇతర స్థానానికి మార్చాలని, అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి అందుతున్న వైద్యం గురించి తెలుసు కున్నారు. హృదయ చికిత్స విభాగంలో అమర్చిన కంప్లైంట్ బాక్స్ ను కలెక్టర్ తెరవగా, సక్రమంగా వైద్య సేవలు అందడం లేదని , సిబ్బంది దురుసుగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొనగా కలెక్టర్ తీరును మార్చుకొని మానవతా దృక్పథంతో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. వైద్య సిబ్బందికి అందుబాటులో ఉండాలని సూచించారు.వైద్యులు సిబ్బందికి ఐడి కార్డులు



ఉండాలన్నారు. దవాఖాన ఆస్తుల రక్షణ, రోగుల భద్రతా విషయంలో సెక్యూరిటీ సంస్థ బాధ్యత వహించాలని, జూనియర్ డాక్టర్లతో పాటు సెక్యూరిటీ, శానిటరీ, పేషెంట్ కేర్ సిబ్బందికి వేర్వేరుగా భద్రతా అంశాలపై కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంజిఎం పర్యవేక్షకులు కిశోర్, డి ఎం హెచ్ ఓ, ఎంపిడిసిల్ డీఈ మల్లికార్జున్, డిబిసిడిఓ పుష్పలత, ఆర్ ఎం ఓలు, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.





# జిల్లా కి రెండు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, జూన్ 20, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నియోజకవర్గాలలో అడ్వానస్డ్ టెక్నాలజీ సెంటర్లను(ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పిం చిందని ఇందులో భాగంగా జిల్లాలోని జనగామ నియోజకవర్గానికి, అలాగే స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గానికి అడ్వానస్డ్ టెక్నాలజీ సెంటర్లు మంజూరు అయినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదనిఅందులో భాగంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏటీసీ లను ఏర్పాటు చేస్తుంద న్నారు. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ ఐటీఐ లో ఎన్ సీవీ టీ అనుమతించిన ఇండస్ట్రీ 4.0 ట్రేడ్స్ ఆధారంగా యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణ అందించేందుకు టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ భాగస్వామ్యంలో ఈ అడ్వానస్డ్ టెక్నాలజీ సెంటర్ల స్థాపించనున్నట్లు కలెక్టర్ తెలిపారు . ఏటీసీ సెంటర్ల ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఐటీఐ ను ఎటీసీ (అడ్వానస్డ్ టెక్నాలజీ సెంటర్)లుగా అప్గ్రేడ్ చేసిందన్నారు. ఈ కేంద్రాలలో శిక్షణ పొందిన తర్వాత, యువత తమ సొంత కంపెనీలను కూడా ఏర్పాటు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# ఘనంగా రామలింగేశ్వర స్వామి ఆలయం వార్షికోత్సవం



గీసుగొండ జూన్ 20 (సూర్య)గ్రేటర్ వరంగల్ 16 డివిజన్ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం వైభవంగా జరిగింది.బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టి కొప్పుల రాంబాబు ఆద్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల నియోజకవర్గ కంటెస్టెంట్ కాండేట్ డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్. హాజరు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ కాళీ ప్రసాద్ రావ్ మాట్లాడుతూ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని,ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.కార్యక్రమంలో 16వ డివిజన్ అధ్యక్షురాలు జాలిగపు ప్రసన్న రాంప్రసాద్,జిల్లా కౌన్సిల్ మెంబర్ గోదాసి అశ్విని కుమార్,జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి,బిజెపి జిల్లా సీనియర్ నాయకులు ఆరె కుమార్, సుంకర రాజు,నియోజవర్గ కన్వీనర్ ములక ప్రసాద్,డివిజన్ ప్రధాన కార్యదర్శి సంగతాల శ్రీనివాస్,డివిజన్ కార్యదర్శి వేణు,భవత్ గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలను పెంపొందించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 20, మేజర్ న్యూస్ సూర్య: ప్రజలకు నిజాయితీతో సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన తోట వీరస్వామి, కే పోచయ్య, ఎం రమేష్, ఎం సుధాకర్, పి రమేష్ లు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలిపారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఎస్ఐలకు సూచించారు.



# పరకాల మున్సిపల్ కమిషనర్ గా సుష్మ

పరకాల, జూన్ 30, మేజర్ న్యూస్, పరకాల ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ గా టిపిఓ సుష్మ ను నియమిస్తు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న చెలుపూరి వెంకటేష్ లాంగ్ లీవ్ పెట్టడం తో పరకాల మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న సుష్మ ను ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ గా ప్రభుత్వం నియమిస్తు ఉత్తర్వులు జారీ చేసింది.

# గు(రేవుల యూత్ కి వాలీబాల్ కిట్ పంపిణీ

**కన్నాయిగూడెం ఎస్ఐ. వెంకటేష్**



కన్నాయిగూడెం, జూన్ 20(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో,శుక్రవారం రోజున స్థానిక ఎస్ఐ వెంకటేష్ గూర్రేవుల గ్రామంలో యవతకు వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,క్రీడలతో పాటు చదువులో రాణించాలన్నారు.మత్తుకు బానిసై తమ బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని,డ్రగ్స్ లాంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని,చదువుపై దృష్టి సారించి ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని ముందుకు సాగుతూ స్వామి వివేకానంద లాంటి మహాత్ములను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలను అవరోధించి తల్లిదండ్రులకు ,గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు.



# ఆయిల్ ఫామ్ సాగు, ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన

**ఆయిల్ ఫామ్ మిషన్ పథకంతో రైతులకు మేలు**

**జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి దండు సంజీవరావు**

గోవిందరావుపేట, జూలై 20 (మేజర్ న్యూస్ సూర్య): ఆయిల్ ఫామ్ పంట సాగుతో రైతులకు మేలు జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆయిల్ ఫామ్ మిషన్ పథకం రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జిల్లాలో కొనసాగుతుందని రైతులు ఈ అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి దండు సంజీవరావు తెలిపారు. మండలంలోని రామ్ నగర్ గ్రామంలో శుక్రవారం ఆయిల్ ఫామ్ సాగు ప్రాముఖ్యత గురించి జిల్లా ఉద్యాన అధికారి దండు సంజీవరావు ఆయిల్ ఫామ్ సాగు ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. భారతదేశంలో వంటనూనెల ఉత్పత్తి 16.69 మిలియన్ మెట్రిక్ టన్నుల కాగా 33.20 మిలియన్ మెట్రిక్ టన్నుల వినియోగం జరుగుతున్నదని, సంవత్సరానికి భారతదేశంలో పామ్ ఆయిల్ 259 లక్షల టన్నులు వినియోగానికి అవసరం కాగా 100 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతుంది. 67శాతం పామాయిల్ ఇతర దేశంలో నుండి దిగుమతి సుంకం చెల్లించి తీసుకుంటున్నాము. మనదేశంలో 13.24 లక్షల ఎకరాల్లో సాగు ఉండగా ఇంకా 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు కావాలని వంటనూనెల దిగుమతి భారాన్ని తగ్గించడానికి భారత్ ఆయిల్ ఫామ్ మిషన్ పథకాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తుందని అన్నారు. ములుగు డివిజన్ ఉద్యాన అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ మొక్కలపై 90 శాతం రాయితీ, ఎకరానికి 11600 రూపాయలు 4 సంవత్సరాల పాటు అంతర పంటలు యాజమాన్యం కోసం రూ.16800 డ్రిప్ పరికరాల కోసం 22,518 మొత్తంగా 50918 రాయితీ రాష్ట్ర ప్రభుత్వం



ఉద్యాన శాఖ ద్వారా అందిస్తుంది. ఆయిల్ ఫామ్ పంట కాకుండా సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి పథకంలో మామిడి, జామ, నిమ్మ, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, మల్చింగ్, పథకాలు అమల్లో ఉండగా మైక్రో ఇరిగేషన్ పథకంలో డ్రిప్, స్ప్రింక్లర్ కూడా రైతులకు అందించడం జరుగుతుంది. ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా సౌర విద్యుత్తు మోటార్లు, డ్రిప్ తో పాటు ఆయిల్ ఫామ్ మొక్కలు 100 శాతం రాయితీపై పట్టా కలిగిన పోడు భూములను కలిగిన గిరిజన రైతులకు ఐటిడిఏ, ఏటునాగారం ద్వారా మంజూరు కావడం జరుగుతుంది. ఆసక్తిగల రైతులు దరఖాస్తులను సమీప పెసా కోఆర్డినేటర్స్, మండలంలోని ఆయిల్ ఫామ్ ప్రతినిధిని, సమీప ఉద్యాన అధికారులు సంప్రదించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీకాంత్, కేఎన్ బయో సైన్స్ మండల ప్రతినిధి సురేష్, నవీన్ నాయక్, రైతులు సోనియా నాయక్, భూక్య మోహన్, సీతారాం, సమ్మయ్య, సారక్క, రజిత, శారద, తదితరులు పాల్గొన్నారు.





# యువత దేశానికి ఆదర్శం కావాలి

**- ఎయిర్ వింగ్ ఎన్సిసి విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ**

**- ఎన్సిసి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వింగ్ కమాండర్ వినోద్ కుమార్ ఆర్య**

వర్ధన్నపేట జూన్ 20 మేజర్ న్యూస్ సూర్య:యువత ఎన్సిసి ఇయర్ రింగులో శిక్షణ పొంది దేశానికి ఉపయోగకరంగా ఉండాలని ఎన్సిసి అడ్మినిస్ట్రేటివ్





ఆఫీసర్ వింగ్ కమాండర్ వినోద్ కుమార్ ఆర్య అన్నారు. గురువారం వర్ధన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 27 మంది ఎన్సిసి కేడెట్ లకు ఉచిత యూనిఫామ్ కిట్ ను 4(టీ) ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్సిసి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, వింగ్ కమాండర్, వినోద్ కుమార్ ఆర్య చేతుల మీదుగా అంద చేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఎన్సిసి వల్ల నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే కాక ఎన్నో మెండైన అవకాశాలు కలుగుతాయని తెలియచేసారు. అదేవిధంగా పాఠశాల మొదటి బ్యాచ్ లో ఉత్తీర్ణత సాధించిన 22 మంది ఎన్సిసి విద్యార్థులకు 'ఏ' సర్టిఫికేట్ లను



అందజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ వర్ధన్నపేట పాఠశాలలో ఎన్సిసి ఒక గొప్ప అవకాశముగా అభివర్ణించారు.వర్ధన్నపేట విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనుటకు పాఠశాలలో పెద్ద ఎత్తున అడ్మిషన్లు పెంపొందించాలని సూచించారు. పాఠశాల అసోసియేట్ ఎన్సిసి ఆఫీసర్, ఫస్ట్ ఆఫీసర్, ఎన్. మనుజేందర్ రెడ్డి మాట్లాడుతూ యూనిఫామ్ కిట్ లో ఎన్సిసి బ్లూ గ్రే-యూనిఫామ్ తో పాటు ట్రాక్ సూట్, పి-కాప్ ,టీ- షర్ట్ , రెండు జతల షూస్, సాక్స్, బెల్ట్, బారెట్, ఎంబ్లెమ్, పంపం, ఎన్సిసి షోల్డర్ బ్యాడ్జ్, నేమ్ ప్లేట్, విజిల్ రోప్, షూ పోలిష్, బ్రష్ మొదలైనవి అందచేశామన్నారు. నేటి క్రమశిక్షణ గల క్యాడెట్లే రేపటి భావిభారత నిర్మాతలని వారు తెలియ జేశారు.. ఈ కార్యక్రమములో యూనిట్ అడ్జెటెంట్ ఆర్కే శర్మ, జి సి ఐ శీతల్ రాణా, ట్రైనింగ్ ఐ సి అశోక్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు వాణి, అశోక్, కుమార స్వామి, దేవయ్య, లలిత్ కుమార్, రజని ప్రియదర్శిని, రోహిణి, కళ్యాణి, సునీత, మంజు సుప్రియ, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు

వెంకటాపురంనూగూరు జూన్ 20 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోమంగవాయి గ్రామం లో సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన సదస్సు డ్వాక్రా మహిళలకు కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యం లో ఏర్పాటు చేయడం అయినది. ఈ కార్యక్రమానికి. డాక్టర్ సూర్య హాజరైనారు సూర్య మాట్లాడుతూ మీ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. దోమలు రాకుండా దోమతెరలు వేసుకోవాలని. ఇంటి చుట్టుపక్కల ఏమైనా నీరు నిల్వ ఉంటే శుభ్రంగా




చేసుకోవాలని తెలియజేశారు. వర్షా కాలం లో వర్షాలు ఎక్కువగా రావడం వల్ల విష జ్వరాలు చాలా మందికి వస్తాయి. కాచి చల్లార్చిన నీళ్లను తాగాలని పరిశుభ్రమైన బట్టలు వేసుకోవాలని ఇంటి చుట్టూ మురుగునీరు చేరకుండా శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమానికి వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి హనుమంత్ యానిమేటర్స్ పద్మ, ఇందిరా,ఉషా



ప్రశాంత్, నరేష్, గ్రామస్తులు 70 మంది పాల్గొన్నారు




# ఎమ్మెల్యే రేవూరిపై కొండా వాఖ్యలు సహించం

### గీసుగొండ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్

గీసుగొండ జూన్ 20 మేజర్ న్యూస్ (సూర్య): పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని గీసుగొండ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రి లాంటీ వారైనా రేవూరి ప్రకాష్ రెడ్డి పై కొండా మురళి మాట్లాడడం మంచిది కాదన్నారు.ప్రకాష్ రెడ్డి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి నర్సంపేట నియోజకవర్గాన్ని ఒక ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దాడని,పరకాల నియోజక వర్గాన్ని అదే రీతిలో ఆదర్శంగా తీర్చి దిద్దుతున్నాడని పేర్కొన్నారు.పరకాల నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో రేవూరి ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారని,ఎవ్వరి సహకారం తో గెలవడలేదని అన్నారు.ప్రకాష్ రెడ్డి మచ్చలేని మనిషని,అభివృద్ధి పనులలో ముందు వరుసలో ఉంటారన్నారు.ఈ వయసులోను వరంగల్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో పోటీ పడుతున్నారని అన్నారు.పరకాల నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని,గీసుకొండ మండల మహిళ సోదరీమణులకు డైరీ ఫామ్ ఏర్పాటుకై,మహిళలకి టెక్స్ టైల్ పార్క్ లో టైలరింగ్ ఉద్యోగాలు కల్పించారని, పరకాల పట్టణంలో 200కోట్ల రూపాయలతో పేద విద్యార్థుల కోసం కార్పొరేట్ స్థాయిలో పాఠశాలను



తీసుకొచ్చిన ఘనత ప్రకాష్ రెడ్డిదేనని అన్నారు.రైతులకు ద్యుత్ సమస్యలు రాకుండా మొగిలిచర్ల లో రూ.9 కొట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.రేవూరి పై కొండా మురళి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎనమామల మార్కెట్ డైరెక్టర్ ఆకుల రుద్ర ప్రసాద్,బీసీ సెల్ మండల అధ్యక్షులు వజ్ర రాజు,గీసుకొండ మండల ప్రధాన కార్యదర్శి కక్కెర్ల సుభాష్,గ్రామ పార్టీ అధ్యక్షులు రవికుమార్, రాజన్న, రాంబాబు, రమేష్ ,దౌడు ప్రవీణ్, సతీష్, నరసింహా, రమేష్, జల్లల రవి,నరేందర్ , వాంకుడోత్ నరసింహ,వీరేంద్ర,అజయ్ పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి ....ప్రాణాలను రక్షించుకోండి



### ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి

తాడ్వాయి జూన్ 20మేజర్ న్యూస్ సూర్య : ద్విచక్రహనదారులు హెల్మెట్ ధరించి ప్రాణాలు రక్షించుకోండి అని ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం వినూత్న కార్యక్రమం చేపట్టారు. మండలం లోని వివిధ గ్రామాలలో పర్యటించి హెల్మెట్ ప్రాధాన్యతను వివరిస్తూ యువతకు చైతన్యవంతం చేస్తూ అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా వివిధ గ్రామాలకు హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ పై వెళ్తున్న ద్విచక్ర వాహన దారులకు ఎస్ఐ పూల బోకేలు బహుకరించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.వీరిని పూర్తిగా తీసుకొని యువత అవగాహన కలిగి ఉండాలని యువతకు పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని కొండపర్తి గ్రామంలో స్వచ్ఛ భారత్ నిర్వహించి చెత్తాచెదారం తొలగించి యువతకు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట సివిల్,సిఆర్పిఎఫ్ పోలీసులు గ్రామస్తులు తదితరులున్నారు.

# నేర పరిశోధనలో సీసీ కెమెరాలు కీలకం

### కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్



కన్నాయిగూడెం, జూన్ 20(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో ఎస్ఐ ఇనిగాల వెంకటేష్ చొరవతో బుట్టాయిగూడెం ప్రధాన రహదారిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర చాల కీలకమని, మీ పరిసర ప్రాంతాలలో ఇవి ఏర్పాటు చేసుకోవడం వలన అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు, సహాయపడుతాయని,నేర పరిశోధనలలో కనిపించని నాలుగవ సింహంల ప్రమాదాలు చేసి పారిపోయే వారిని గుర్తించేందుకు సీసీ కెమెరాల పాత్ర చాలా కీలకమని,సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు వచ్చి ప్రతి గ్రామంలో, ప్రధాన కూడల్లలో,కిరాణ షాపుల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి,మండల ప్రజలు, యవత,వ్యాపారస్తులు సహకరించాలని తెలిపారు.

# రుద్రారం నూతన జిపి భవనానికి భూమి పూజ



మాల్హార్, జూన్ 20 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండల పరదిలోని రుద్రారం గ్రామానికి నూతన గ్రామ పంచాయతీ భవనం మంజూరు అయినా విషయం విదితమే. కాగా శుక్రవారం రోజున గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభం చేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు బడితేల రాజయ్య మాట్లాడారు. రుద్రారం గ్రామానికి సి ఆర్ ఆర్ నిధులు ఇరవై లక్షలు మంజూరు చేయించిన రాష్ట్ర ఐటి, శాసనసభ వ్యవహారల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బడితేల రాజయ్య, రుద్రారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రగిరి సంపత్, నస్పూరి తిరుపతి, పిఎసిఎస్ డైరెక్టర్ సంగెం రమేష్, మాజీ వార్డు సభ్యులు మూడేత్తుల రమేష్, జగ్గయ్య, చంద్రమోహన్, సత్యం, చంద్రగిరి అశోక్, రమేష్, స్వామి, లింగయ్య, బుచ్చయ్య, తిరుపతి, చిట్యాల లచ్చయ్య, సారయ్య శంకర్, సమ్మయ్య, కిషన్, గాదెరాము, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజా చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి



తాడ్వాయి జూన్ 20మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కామారం గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో మంజూరు అయిన రేగ ధనలక్ష్మి ఇంటి నిర్మాణం కోసం ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి కొబ్బరికాయ కొట్టి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల తాహశీల్దార్ సురేష్ బాబు,డిప్యూటీ తహసీల్దార్ నాగేంద్రబాబు, మండల అధ్యక్షురాలు కోర్నిబెల్లి సావిత్రి, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మావోయిస్టు అగ్రనేత గణేష్ అంత్యక్రియలు

## శోకసంద్రం లో వెలిశాల గ్రామం

టేకుమట్ల జూన్ 20 మేజర్ న్యూస్ సూర్య : గత మూడు రోజులుగా ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న మావోయిస్టు అగ్రనేత అంత్యక్రియలు ఎట్టకేలకు శుక్రవారం నిర్వహించారు. గత మూడు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన ఎన్





కౌంటర్ లో గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ మరణించిన విషయం తెలిసినదే, కాగా గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ ఇటీవల జరిగిన ఎన్కౌంటర్లో మరణించగా ఆయన స్వగ్రామమైన వెలిశాలలో మాజీ మావోయిస్టులు, గ్రామ ప్రజలు, మాజీ విప్లవకార్లు ప్రజా ప్రతినిధుల మధ్య శోక తప్త హృదయాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మాజీ మావోయిస్టు కళాకారుల సంఘం




సభ్యులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులు, విప్లవ సంఘాల నాయకులు ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఉద్యమ నాయకునికి కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాల ప్రజాసంఘాల నాయకులు, మాజీ మావోయిస్టులు, ఉద్యమ నేతలు, బంధుమిత్రుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు





# నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



## పతంజలి యోగా ఆధ్వర్యంలో పరకాల వ్యవసాయ మార్కెట్ లో యోగా దినోత్సవ వేడుకలు

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరు

పరకాల, జూన్ 20, మేజర్ న్యూస్ సూర్య: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు( శనివారం      ) పరకాల పతంజలి యోగ ఆధ్వర్యంలో పరకాల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు యోగా గురువు కొలుగూరి రాజేశ్వరరావు తెలిపారు . వేడుకలకు ముఖ్య అతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఏటా యోగా దినోత్సవం రోజున పరకాలలో యోగా వేడుకలు గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యేడాది కూడా యోగా దినోత్సవాన్ని ఘనంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పదిహేను రోజులుగా పరకాల లోని గణపతి డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రతిరోజూ యోగా తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణానికి చెందిన యోగా సాధకులు పెద్ద సంఖ్యలో యోగా తరగతులకు వస్తున్నారని తెలిపారు. నేడు గ్రేన్ మార్కెట్ ఆవరణలో జరిగే యోగా దినోత్సవానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు జరిగే యోగా వేడుకలకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని యోగా గురువు కొలుగూరి రాజేశ్వరరావు తెలిపారు.



# యోగా వల్ల ఆరోగ్యం, శక్తి మెరుగుపడుతుంది



## ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబా

వరంగల్ లీగల్ :జూన్ 20: మేజర్ న్యూస్ (సూర్య) యోగ సాధన వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం తో పాటు శక్తి మెరుగుపడుతుందని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవా సంస్థ చైర్మన్ వి.బి నిర్మల గీతాంబ అన్నారు.అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ బార్ అసోసియేషన్, జిల్లా న్యాయ సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో యోగ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ యోగా మానసిక, శారీరక, ఆధ్యాత్మిక అంశాలలో సామరస్యాన్ని ప్రోత్సహిస్తుందన్నారు.ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా గురువు శోభా బృందం ఆధ్వర్యంలో వివిధ ఆసనాలు, శ్వాస పద్ధతులు ప్రదర్శించారు. ఈ క్రమంలో యోగా టీచర్లు శోభ, భాస్కర్ యోగా ప్రాముఖ్యతపై వివరిస్తూ ఆరోగ్యపూరిత జీవనానికి యోగా ఉపయోగపడుతుందన్నారు.యోగా గురువులను న్యాయమూర్తులు, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమానికి విశిష్ఠ అతిథిగా హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. కె.పట్టాభి రామారావు, వరంగల్,



హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయి కుమార్, క్షమాదేశ్ పాండే, ఇతర న్యాయమూర్తులు వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వలుస సుధీర్, డి. రమా కాంత్, ఉపాధ్యక్షులు మైదం జయపాల్, పలువురు సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వెంకటాపురం మండలం లో కొనసాగుతున్న బంద్



వెంకటాపురం, నూగూర జూన్ 20 సూర్య మేజర్ న్యూస్: మావోయిస్టుల పిలుపు మేరకుములుగు జిల్లా వెంకటాపురం మండలంలో శుక్రవారం బంద్ ప్రశాంతంగా కొనసాగుతున్నది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన వెంకటాపురం మండలంలోఅదనపు పోలీస్ ల మోహరింపుతో గ్రామాల్లో ఇళ్లలోంచి బయటకు వెళ్లాలంటే గిరిజనులు భయపడుతున్నారు. వెంకటాపురం పోలీస్ స్టేషన్ల పరిదిలో రెడ్ అలర్ట్ ప్రకటించారు. వ్యాపారస్తులువాణిజ్య సంస్థలు, పెట్రోల్ బంకులు, సినిమా హాలు మూసివేశారు. వెంకటాపురం ప్రధాన వీధులలో పోలీసు బలగాలు మోహరించాయి. వచ్చే పోయే వాహనాలను పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి అపరిచిత వ్యక్తుల ఆచూకీ రాబడుతున్నారు.

## కాటారంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్ కి వినతి



కాటారం, జూన్ 20, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలో క్రీడాకారుల సౌకర్యాల కోసం, క్రీడ అభివృద్ధి కోసం మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్ కు సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసినట్లు డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మండలంలో ఎంతోమంది ప్రతిభవంతులైన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన మైదానం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాటారం శివారులోని ఊర చెరువును ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో సర్వే నెంబర్ 71 లో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని, గత ప్రభుత్వంలో మినీ స్టేడియం కోసం వచ్చిన 30 లక్షల రూపాయలను ఖర్చు చేసి క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా చూడాలని కోరారు. గత ప్రభుత్వం కాటారం శివారులోని తిమ్మన్న కుంటలు ఏర్పాటు చేస్తానని ఆర్భాటాలు సృష్టించి ఇప్పటివరకు మినీ స్టేడియంలో కలగానే మిగిల్చారని తెలిపారు. ఇప్పటికైనా పాలకులు క్రీడామైదానం స్థలం కబ్జా గురికాకముందే క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా క్రీడాభివృద్ధి జరిగే విధంగా ఆ స్థలంలో మినీ స్టేడియం ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ బొడ్డు రాజ్ కుమార్, రైతు సంఘం నాయకులు గుమ్మడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

**జిల్లాలో 73129 మంది రైతుల ఖాతాల్లో**

**75 కోట్ల 13లక్షల రైతు భరోసా నిధులు జమ**

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్**

**ప్రభుత్వం విడుదల చేసిన రైతు భరోసా నిధులతో రైతుల్లో ఆనందం**

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 20 (మేజర్ న్యూస్): ఖరీఫ్ పంట ఆరంభంలోనే అన్నదాతల కళ్ళలో ఆనందం నిండుతుంది. పంట సాగు కోసం రైతులు దుక్కులు దున్నుతున్న క్రమంలోని రైతు భరోసా సొమ్ములు రైతు ఖాతాలో జమ కావడంతో రైతుల్లో ఆనందం వెలువరిస్తుంది. రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి రైతు భరోసా నిధుల విడుదలతో వెల్లడైంది. 2025 వానాకాలంలో సాగుకు సిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో, సాగుకు ముందు పెట్టుబడి సాయంగా రైతులకు రైతు భరోసా నిధులు అందడం ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా నిధుల విడుదల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. సాగులో జాప్యం కాకుండా సకాలంలో సహాయం అందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. రైతు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న చర్యలు భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత స్థిరంగా, లాభదాయకంగా మార్చనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో 2025 సంవత్సరం వానాకాలం సీజన్ కు గానూ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం సోమవారం నుంచి ప్రారంభించింది. ఎకరానికి సంవత్సరంకు 12 వేల రూపాయల చొప్పున వానాకాలం 2025 సీజన్ కు 6 వేల రూపాయల చొప్పున రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు జూన్ 20వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు 73129 మంది రైతుల ఖాతాల్లో 75 కోట్ల 13లక్షల నిధులు విజయవంతంగా జమయ్యాయని జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. వానాకాలం 2025 రైతు



భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు జూన్ 20 ఉదయం 10 గంటల వరకు జిల్లాలో వానాకాలం 2025కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది. జిల్లావ్యాప్తంగా 9 మండలాల నుంచి 86273 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్దిపొందేందుకు అర్హులుగా గుర్తించబడ్డారు. ఇందుకోసం 103 కోట్ల 70 లక్షల రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకోగా, కాగా ఇప్పటి వరకు 73129 మంది రైతులకు 75 కోట్ల 13 లక్షల రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయి.

ఈ కార్యక్రమం రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో ఈ పంపిణీ సమర్థవంతంగా కొనసాగుతోందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. ఏటూరునాగారం మండలంలో 6247 మంది రైతులకు 6 కోట్ల 19 లక్షలు, గోవిందరావుపేట మండలంలో 6021 మంది రైతులకు 6 కోట్ల 54లక్షలు, కన్నాయిగూడెం మండలంలో 4399 మంది రైతులకు 4 కోట్ల 12 లక్షలు, మంగపేట మండలంలో 8949 మంది రైతులకు 11కోట్ల 35 లక్షలు, తాడ్వాయి మండలంలో 6306 మంది రైతులకు 7కోట్ల 41లక్షలు, వెంకటాపురం మండలంలో 7150 మంది రైతులకు 6 కోట్ల 92లక్షలు, వాజేడు మండలంలో 7665 మంది రైతులకు 6 కోట్ల 92లక్షలు, ములుగు మండలంలో 16257 మంది రైతులకు 15 కోట్ల 53 లక్షలు, వెంకటాపూర్ మండలంలో 10135 మంది రైతులకు 10కోట్ల 11లక్షల రైతు భరోసా నిధులు వారి ఖాతాలలో జమ కావడం జరిగిందని తెలిపారు. ఖరీఫ్ పంట పెట్టుబడి ప్రారంభంలోనే పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందజేసిన ఈ నగదును జిల్లాలను రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలుకు వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు

వెంకటాపురంనూగూరు జూన్ 20 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోమంగవాయి గ్రామం లో సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన సదస్సు డ్వాక్రా మహిళలకు కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యం లో ఏర్పాటు చేయడం అయినది. ఈ కార్యక్రమానికి. డాక్టర్ సూర్య హాజరైనారు సూర్య మాట్లాడుతూ మీ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. దోమలు రాకుండా దోమతెరలు వేసుకోవాలని. ఇంటి చుట్టుపక్కల ఏమైనా నీరు నిల్వ ఉంటే శుభ్రంగా




చేసుకోవాలని తెలియజేశారు. వర్షా కాలం లో వర్షాలు ఎక్కువగా రావడం వల్ల విష జ్వరాలు చాలా మందికి వస్తాయి. కాచి చల్లార్చిన నీళ్లను తాగాలని పరిశుభ్రమైన బట్టలు వేసుకోవాలని ఇంటి చుట్టూ మురుగునీరు చేరకుండా శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమానికి వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి హనుమంత్ యానిమేటర్స్ పద్మ, ఇందిరా,ఉషా



ప్రశాంత్, నరేష్, గ్రామస్తులు 70 మంది పాల్గొన్నారు




# ఎమ్మెల్యే రేవూరిపై కొండా వాఖ్యలు సహించం

### గీసుగొండ మండల పార్టీ అధ్యక్షులు- తుమ్మనపల్లి శ్రీనివాస్

గీసుగొండ జూన్ 20 మేజర్ న్యూస్ (సూర్య): పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని గీసుగొండ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రి లాంటి వారైనా రేవూరి ప్రకాష్ రెడ్డి పై కొండా మురళి మాట్లాడడం మంచిది కాదన్నారు.ప్రకాష్ రెడ్డి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి నర్సంపేట నియోజకవర్గాన్ని ఒక ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దాడని,పరకాల నియోజక వర్గాన్ని అదే రీతిలో ఆదర్శంగా తీర్చి దిద్దుతున్నాడని పేర్కొన్నారు.పరకాల నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో రేవూరి ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారని,ఎవ్వరి సహకారం తో గెలవడలేదని అన్నారు.ప్రకాష్ రెడ్డి మచ్చలేని మనిషని,అభివృద్ధి పనులలో ముందు వరుసలో ఉంటారన్నారు.ఈ వయసులోను వరంగల్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో పోటీ పడుతున్నారని అన్నారు.పరకాల నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని,గీసుకొండ మండల మహిళ సోదరీమణులకు డైరీ ఫామ్ ఏర్పాటుకై,మహిళలకి టెక్స్ టైల్ పార్క్ లో టైలరింగ్ ఉద్యోగాలు కల్పించారని, పరకాల పట్టణంలో 200కోట్ల రూపాయలతో పేద విద్యార్థుల కోసం కార్పొరేట్ స్థాయిలో పాఠశాలను




తీసుకొచ్చిన ఘనత ప్రకాష్ రెడ్డిదేనని అన్నారు.రైతులకు ద్యుత్ సమస్యలు రాకుండా మొగిలిచర్ల లో రూ.9 కొట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.రేవూరి పై కొండా మురళి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎనమామల మార్కెట్ డైరెక్టర్ ఆకుల రుద్ర ప్రసాద్,బీసీ సెల్ మండల అధ్యక్షులు వజ్ర రాజు,గీసుకొండ మండల ప్రధాన కార్యదర్శి కక్కెర్ల సుభాష్,గ్రామ పార్టీ అధ్యక్షులు రవికుమార్, రాజన్న, రాంబాబు, రమేష్ ,దౌడు ప్రవీణ్, సతీష్, నరసింహా, రమేష్, జల్లల రవి,నరేందర్ , వాంకుడోత్ నరసింహ,వీరేంద్ర,అజయ్ పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి: ఎంపిడిఓ శ్రీనివాస్



### తాడిచర్ల కుట్టు మిషన్ కేంద్రం సందర్శన

మల్హార్, జూన్ 20 మేజర్ న్యూస్ సూర్య : మహిళలు కుట్టు మిషన్ల శిక్షణ పొంది స్వయం ఉపాధితో ఆర్థికంగా స్వావలంబన సాధించాలని మల్హార్ ఎంపిడిఓ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని జయశ్రీ కుట్టు మిషన్ల కేంద్రాన్ని ఏపిఎం కమలతో కలిసి ఎంపీడీవో సందర్శించారు. ఈ సందర్భంగా విఓఏ బొంతల సరిత తో మాట్లాడారు. తాడిచర్ల కుట్టు మిషన్లు కేంద్రంలో సుమారు 200 మంది మహిళలకు ఆర్థికంగా ఎదిగేందుకు కుట్టు మిషన్ల శిక్షణ ఇచ్చేలా కృషి చేసి కుట్టు మిషన్ హబ్ గా తీర్చి దిద్దాలని సూచించారు. ప్రస్తుతం జయశ్రీ కుట్టు కేంద్రంలో కుడుతున్న ప్రభుత్వ పాఠశాల ఏక రూప దుస్తుల స్టిచ్చింగ్ తీరును పరిశీలించారు.

## తొలి సారీ నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై పీడీ యాక్ట్




హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 20, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో తొలి సారి నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై వరంగల్ పోలీస్ కమి షనర్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందు లతో పాటు కాలం తీరిన పురుగు మందులను విక్రయిం చిన వరంగల్ మట్టేవాడ ఇరుకుళ్ళ వేద ప్రకాష్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను శుక్రవారం మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ గోపి నిందితుడికి పరకాల జైలులో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు మరో ఆరుగురు నిందితులతో కలసి ఒక ముఠాగా ఏర్పడి కాలం తీరిన పురుగు మందులను ఫర్టిలైజర్ డీలర్ల నుండి తక్కువ డబ్బులకు కొనుగోలు చేయడం తో పాటు నకిలీ విత్తనాలు, పురుగు మందులను రైతులకు విక్రయిస్తూ మట్టెవాడ పోలీసులు గత నెల ఏప్రిల్ 7 వ తేదీన నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 49 లక్షల52 వేల రూపాయల విలువ గల నకిలీ విత్తనాలు, పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడు మరో మారు నెల 26వ తేదీన నకిలీ పురుగు మందులు విక్రయిస్తుడడంతో మట్టెవాడ పోలీసులు మరో మారు అరెస్ట్ చేసి అతని నుండి 11వేల రూపాయల విలువ నకిలీ పురుగు మందులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కరీంనగర్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు అయినట్లు సీపీ వెల్లడించారు. రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, పరుగు మందులను విక్రయిస్తే పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేస్తామన్నారు. ఎవరైనా విక్రయిస్తే 7799848333 నంబర్ కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి పుట్ట మధు పరమార్శ

మల్హార్, జూన్ 20 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండ లంలోని వల్లెంకుంట గ్రామంలో ఇటీవల మృతి చెందిన నగు నూరి రాంబాయి మ రణించగ శుక్రవారం రాంబాయి దశదిన కర్మ కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జి పుట్ట మధుకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, మాజీ వల్లెంకుంట సర్పంచ్ భాద్రపు సమ్మయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం



గీసుగొండ జూన్ 20 మేజర్ న్యూస్ (సూర్య): ఆపదలో ఉన్న మిత్రుడు కుటుంబానికి ఆర్థిక చే యుతను అందించి త మ ఔదార్యాన్ని చాటు కున్నారు తోటి మిత్రులు .గీసుగొండ మండల కేంద్రానికి చెందిన తాటికొండ బ్రహ్మాచారి ఇటీవల అనారోగ్య కారణంతో మరణించారు.తోటి మిత్రుడి తండ్రి చనిపోవడంతో పాటు మిత్రుడు శివుడు అనారోగ్యంతో ఉండడంతో 2000- 2001 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన స్నేహితులు రూ.26 వేలు అందచేశారు. కార్యక్రమంలో పసుల రాజేందర్,రాగిరి రాజేందర్,కోల రంజిత్,కోట బాబు,కోల విష్ణు చందర్,వజ్ర రాజు,ఎండి జహీర్,కోటఅశోక్, కురిమిళ్ళ వేణు,పసుల యుగేందర్,పసుల రమేష్,కె.రాజు,మహేందర్,సుందరయ్య,తదితరులు ఉన్నారు.

# ప్రపంచ యోగ దినోత్సవం




పాలకుర్తి జూన్ 20 మేజర్ న్యూస్ (సూర్య)ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సుధ హై స్కూల్ చిన్నారులు యోగ అనే అక్షర క్రమంలో కుచోబెట్టరు, అలాగే యోగ వలన కలిగే లాభాలను, మానసిక శారీరక అభ్యున్నతికి ఎలా ఉపయోగ పడుతోంది తెలియచేశారు, రేపటి శనివారం జరిగే యోగ ప్రత్యేక కార్య క్రమం లో అందరూ పాల్గొనాల్సిందిగా స్కూల్ కరస్పాండెంట్ రాపాక విజయ్ తెలియ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## విశ్వనాథ కాలనీ గ్రామంలో గలాట..!



భీమదేవరపల్లి, జూన్ 20(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని విశ్వనాథ కాలనీ గ్రామంలో గలాట చోటుచేసుకుంది. గత రెండు రోజులుగా భూమి విషయంలో గ్రామంలో జరుగుతున్న గొడవ శుక్రవారం తీవ్రస్థాయికి చేరుకుంది. సర్వే నంబర్ 272 లో తలెత్తిన వివాదంతో గ్రామస్తుల మధ్య గొడవకు దారితీసింది. గ్రామానికి చెందిన బొమ్మిశెట్టి సారయ్య కు సంబంధించిన రేకుల షెడ్, గడ్డి కట్టలను కొందరు గ్రామస్తులు తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో ఒక్కసారిగా ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి, ఆందోళనకారులను చెదరగొట్టారు. ఇరు వర్గాలకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. దీంతో గొడవ కొంతమేరకు సర్దుమనిగింది. మొత్తం మీద వివాదంలో ఉన్న సర్వే నంబర్ లోని భూమి ఎవరికి చెందుతుందో సంబంధిత అధికారులు వెల్లడించాల్సి ఉంది.

## పార్టీలకు అతీతంగా సీఎం సహాయ నిధి
## నిరుపేదల వైద్య సహాయానికి సీఎం సహాయ నిధి ధైర్యాన్నిస్తుంది
## దేవరుప్పుల గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య



దేవరుప్పుల జూన్ 20 మేజర్ న్యూస్ (సూర్య):పార్టీలకు అతీతంగా సీఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేయడం జరిగిందని కాంగ్రెస్ దేవరుప్పుల గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండలాధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన బండి శ్రీహరి తోటకూరి హేమలత కొంపెల్లి లాలు బుర్ర ప్రభాకర్ ఊడుగు సత్యనారాయణ లకు సీఎం సహాయనిధి ద్వారా విడుదలైన చెక్కులను పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల వైద్య సహాయానికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో ధైర్యాన్నిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. సీఎం సహాయనిధి పథకం నిరుపేదలకు వరం లాంటిదని, పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రజాపాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల యూత్ అధ్యక్షులు పులిగిళ్ళ వెంకన్న యదవ్ గ్రామ యూత్ అధ్యక్షులు ఆకుల సంతోష్ గౌడ్ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి నడిదే చల్మారెడ్డి రెడ్డిరాజుల రమేష్ బోనగిరి యాకస్వామి గోలి కృష్ణారెడ్డి రెడ్డిరాజుల ఎల్లప్ప జక్కుల గంగరాజు పులిగిల్ల ఎల్లయ్య రేగటి సోమన్న నాతి పూర్ణచందర్ కారుపోతుల విజయ్ కుమార్ నీలారపు మహేష్ లొడంగి అశోక్ గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 26న సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి.



**-సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్ నాయక్.**

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 20.సేవాలాల్ రాష్ట్ర మహాసభను జూన్ 26, గురువారం మధ్యాహ్నం 12-00గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ నందు జరుపబడును.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాతీయ, రాష్ట్ర పాత కమిటీలు రద్దు చేస్తూ, నూతన కమిటీ మరియు అనుబంధ కమిటీలు ఎన్నిక నిర్వహించడం జరుగుతుంది.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్ళు గడుస్తున్నా రాజ్యాంగం ఇచ్చిన ఫలాలు గిరిజనులకు దరిచేరలేదు. అందుకు నిదర్శనం నేటికి ఆర్థికంగా, సామాజిక, సాంఘిక సమానత్వం రాకపోవడం, వివక్షను అనుభవిస్తూ, అర్ధాకలితో, హత్యాచారాలతో, ఏజన్సీలో అనారోగ్య సమస్యలతో దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని అర్ధాయుషుతో జీవనం కొనసాగిస్తున్నారు. న్నారు. నేటికి గిరిజనులకు మెరుగైన విద్య, వైద్యం అందక, బలమైన పౌష్టికాహారం అందక, సరియైన ఉపాధిలేక 50 శాతం గిరిజనులు ఉన్నారంటే అతిశయోక్తికాదు.సేవాలాల్ సేన సెప్టెంబర్-9, 2015న రి.నెం. 927/2015ను వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్ నాయకత్వంలో స్థాపించిన విషయం మనందరికి తెలిసిందే.రామ్ రామ్ మహారాజ్ దివ్యహస్తముల మీదుగా ఆనాటి తెలంగాణ మంత్రి ఈటెల రాజేందర్ సమక్షములో ప్రారంభించుకున్నాము. సేవాలాల్ సేన స్థాపన ముందు, స్థాపన తరువాత స్పష్టమైన తేడాను చైతన్యాన్ని, మన జాతికి ఘనమైన మార్పుకు కారణమైనది.ఈ సభ ఉద్దేశ్యం ముఖ్యంగా బంజారా బిడ్డల హక్కులకై,,,,

**-సేవాలాల్ ప్రధానమైన డిమాండ్స్.**

కాంగ్రెస్ ప్రభుత్వం బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలి.నామినేటెడ్ పదవులలో సముచిత స్థానం కల్పించాలి. తిరుమల తిరుపతిలోని హతిరాం బావాజీ మఠ్ మహంతిగా బంజారా సాధువుని నియమించాలి.హతిరాం మఠ్ ఆస్తులను కాపాడాలి.గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ పెంచాలనే కాంగ్రెస్ హామీని నిలబెట్టుకోవాలి. ప్రస్తుత జి.ఓ.నెం. 33 ద్వారా అమలు అవుతున్న 10% కాపాడాలి. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలి. జి.నెం.3 స్థానంలో వేరొక జి.ఓ. ద్వారా 100% ఉద్యోగాలు ఏజన్సీ గిరిజనులకు అమలు చేయాలి. ఎస్సి/ఎస్టీ ప్రమోషన్లలో అడక్వేసిని తొలగించాలి. ప్రత్యేక ఎస్టీ కమీషన్ నియమించాలి. ప్రైవేటు రంగాలలో ఎస్సీ, ఎస్టీ, బిసి లకు రిజర్వేషన్ కల్పించాలి.ఎస్టీ పెండింగ్ సబ్సిడీ నిధులను తక్షణమే విడుదల చేయాలి. హైదరాబాద్ బస్తీలలో నివాసం ఉంటున్నప్రతి గిరిజన బిడ్డకు 120 గజాల భూమిలో ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలి. (సింగరేణి బస్తీ, ఎన్.టి.ఆర్.నగర్ బస్తీ తదితర బస్తీలు) నిరుద్యోగులకోసం జాబ్ క్యాలండర్ విడుదల చేయాలి. మైదాన ప్రాంతంలో 5 ఐటిడిఏలు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని తక్షణమే ఏర్పాటుచేయాలి.ఈ మహాసభలో మాళోత్ సైదా నాయక్,భూక్యా సంజీవ్ నాయక్, సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు.రమేష్ గిరిజి మహారాజ్,లకావత్ స్వరాజ్ నాయక్,నూనావత్ అశోక్ నాయక్,శ్రీనివాస్ నాయక్, కిషన్ నాయక్, దుర్గ,తదితర నాయకులు పాల్గొంటారు.

# దళిత జర్నలిస్టు సంఘం నూతన కమిటీ ఎన్నిక.



మహబూబాబాద్ టౌన్ జూన్ 20 మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎం ఫంక్షన్ లో దళిత జర్నలిస్టు ఐక్యవేదిక సమావేశం శుక్రవారం నిర్వహించి నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ గా కట్కూరి ప్రసాద్, కో కన్వీనర్లుగా మరిపెడ మండలానికి చెందిన జిన్నా లచ్చయ్య, తొర్రూర్ మండలానికి చెందిన పూర్ణ, నెల్లికుదురు మండలం మహేందర్, కేసముద్రం మండలానికి చెందిన మంద విక్రమ్, ఇనుగుర్తి మండలానికి చెందిన సోమరపు శ్రీరాములు,కొత్తగూడెం మండలం చెందిన ప్రేమ్ సాగర్, కొరివి మండలనికి చెందిన గండమల రోశయ్య, మహబూబాబాద్ మండలానికి చెందిన ధర్మవరం శ్రీనివాస్, వల్లందాస్ సుధీర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం బలోపేతనానికి కృషి చేస్తామని, జర్నలిస్టులకు ఎలాంటి ఆపద వచ్చిన ముందు వరుసలో మేము ఉంటామని, దళిత జర్నలిస్టులందరి ఐకమత్యంగా ఉండి పోరాడుతామని జిల్లా కన్వీనర్ కట్కూరి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరుకుల కిరణ్ మాదాస్ మహేష్, యాకంబ్రం, సాయి మరియు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి పార్థీవ దేహానికి నివాళులర్పించిన బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



హసన్‌పర్తి, జూన్ 20, మేజర్ న్యూస్ (సూర్య).టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ గణేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి జిల్లా మారేడుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కింటుకూరు అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటరులో మరణించారు. మృతదేహం శు క్రవారం ఉదయం స్వంత గ్రామం వేలిశాలకు రాగా విషయం తెలుసుకున్న బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ వేలిశాల గ్రామానికి వచ్చి పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అనంతరం మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ నేత గాజర్ల రవి అలియాస్ గణేష్ సోదరుడు మాజీ మావోయిస్టు నేత, ప్రస్తుత పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ అలియాస్ ఐతు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని వారిని ఓదార్చారు. వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ వేంట బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు శ్రీపతి గోపి, పెరుమాండ్ల అనిల్, శనిగరపు సుమన్, కొడారి అనిల్ తదితరులు ఉన్నారు.

## వసతి గృహాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి



భీమదేవరపల్లి, జూన్ 20(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వసతి గృహాలను అడిషనల్ డిఆర్డిఓ, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు. ముల్కనూర్ లోని బాలికల వసతిగృహం, ఎస్సీ బాలుర వసతిగృహం, భీమదేవరపల్లి గ్రామంలోని ఎస్సీ, బీసీ వసతి గృహాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వసతి గృహాల్లోని సమస్యలను గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే అన్ని సదుపాయాలను వారికి అందజేయాలన్నారు. భోజనానికి సంబంధించిన రోజువారీ మెనూ సూచిక పాటించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం భీమదేవరపల్లి గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. ఆయన వెంట ఏపీవో కుమారస్వామి ఉన్నారు.

# మంత్రి పొంగులేటి నేటి బయ్యారం పర్యటనలోనైనా ఏజెన్సీ ప్రజల ఆర్టిసి బస్ కల నెరవేరేనా....?




### -మండలంలో ఏజెన్సీ గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించండి.

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 20.బయ్యారం మండలం పూర్తి ఏజెన్సీ ప్రాంతం. ఈ మండల కేంద్రం నుండి మండల పరిధిలో చివరి గ్రామానికి వెళ్లాలంటే సుమారు 30 కిలోమీటర్లు వెళ్ళాలి.కానీ మండల కేంద్రం నుండి ఏజెన్సీలో గ్రామాలకు ఎన్నో ఏళ్లుగా బస్సు సర్వీసు లేదు.విద్యార్థులు కాలేజీ కీ మండల కేంద్రానికి వచ్చి చదువుకోవాలన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చదువు కోసం ఆటోల్లో ప్రయాణం చేస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతూ చదువు సాగిస్తున్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడ్డప్పుడు వైద్యం కోసం వెళ్లాలన్న సరైన బస్ సర్వీస్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఎన్నో ఏళ్లుగా ఏజెన్సీ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీసే లేదు.ఎంత అత్యవసరమైనా..సొంత వాహనంలోనో.? లేదా ఆటోలోనో.? ఏజెన్సీ గ్రామాలకు ప్రజలు వెళ్లాల్సిందే.గత సంవత్సరం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ఏజెన్సీ గ్రామలలో పర్యటనలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు చేసిన సందర్బంగా మహిళలు,విద్యార్థులు, వృద్ధులు తమ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీస్ కావాలని ఎమ్మెల్యే కీ వినతి పత్రం ఇచ్చారు.కానీ సంవత్సరం గడిచిన బస్ సౌకర్యం గురించి ఊసే లేదు. ప్రజలు రవాణా కష్టాలు మారలేదు. విద్యార్థులు స్కూళ్లు, కాలేజీలకు వెళ్లాలన్నా.. గ్రామస్తులు ఏదైనా పని కోసం జిల్లా కేంద్రం మహబూబాబాద్ వెళ్లాలన్నా బస్సు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మారుమూల ఏజెన్సీ ప్రాంతం కావడంతో గ్రామాలకు ఇప్పటివరకు అసలు ఆర్టీసీ బస్సు ఊరికి వచ్చిందే లేదు.నేడు మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్బంగా నైనా ఏజెన్సీ ప్రాంతానికి బస్ సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# జులై 9 సమ్మెను జయప్రదం చేయండి




### సిఐటీయు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

హసన్‌పర్తి, జూన్ 20, మేజర్ న్యూస్, (సూర్య).జులై 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం హసన్‌పర్తి లోని శుభమస్తు గార్డెన్స్ లో బొంకూరి నాగరాజు అధ్యక్షతన మున్సిపల్ కార్మికుల మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న రాగుల రమేష్ మాట్లాడుతూ.. 2019లో కరోనా కాలంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో నాలుగు లేబర్‌కోడ్లు తీసుకువచ్చిందని తెలిపారు. దీనిలో భాగంగా ఫ్యాక్టరీస్, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాలు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోనూ 8 గంటల పని స్థానంలో 10 గంటల పనిదినంగా మార్పు చేసిందని తెలిపారు. రక్షణ సౌకర్యాలు కల్పించకుండా మహిళలతో రాత్రి షిఫ్టులలో పనిచేయించుకునేందుకు యాజమాన్యానికి స్వేచ్ఛ ఇస్తూ, శ్రామిక మహిళల హక్కులను కాలరాస్తూ చట్టంలో సవరణలు తెచ్చిందని ఆయన పేర్కొన్నారు. లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, అన్ని ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపివేయాలని, మున్సిపల్, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, సమగ్ర శిక్ష, నేషనల్ హెల్త్ మిషన్, 108, 104, ఆరోగ్యమిత్ర తదితర చిరుద్యోగులు, కార్మికులకు కనీస వేతనాలు, పెన్షన్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని,రక్షణ సౌకర్యాలు, నిబంధనలు అమలు చేయకుండా రాత్రిపూట మహిళలు పనిచేయాలనే ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని డిమాండు చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని, కౌలురైతులకు అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయడంతోపాటు నూతన కౌలుచట్టం చేయాలని కోరింది. ఉపాధిహామీ రోజు వేతనం రూ.600 చెల్లించాలని,పట్టణ ప్రాంతాల్లోనూ పథకం అమలు చేయాలని, కనీస పెన్షన్ రూ.9,000 చెల్లించడంతోపాటు సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని రమేష్ కోరారు.సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు బరుపట్ల మహేష్, పుల్ల అశోక్ మాట్లాడుతూ..విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలని, స్మార్ట్‌మీటర్లు బిగించరాదని, భవన నిర్మాణం, ట్రాన్స్‌పోర్ట్, హమాలీ కార్మికులతో సహా అసంఘటిత రంగ కార్మికులందరికీ సాంఘిక భద్రత కల్పించాలని. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయడంతోపాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు మినిమం టైమ్‌స్కేల్ అమలుకు రమేష్ డిమాండు చేశారు. వీటిపై జూలై 9న రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు గ్రామీణ ప్రాంతంలో ఆందోళనలకు పిలుపునిచ్చాయని, ఈ నేపథ్యంలో సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిఐటియు హసన్పర్తి మండల నాయకులు సందేల బిక్షపతి,సంఘాల రాజు, సంఘాల సందీప్, మహిళా నాయకులు దేవమ్మ,సునీత, రజిత, మమత పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుంది...

## సేవలకు సంబందించిన వివరాలను పొందుపరచాలి....



మహబూబాబాద్, జూన్.20మేజర్ న్యూస్ (సూర్య)జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను, ఆసుపత్రులలో పనిచెయు డాక్టర్ ల వివరాలు కూడా అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని,పనిచేయు సిబ్బంది వివరాలను వారి అర్హత సర్టిఫికెట్ ల ను ఆసుపత్రులలో ప్రదర్శించాలని, ఒకవేళ సిబ్బంధిని, డాక్టర్ లను మార్చినట్లయితే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని పేర్కొన్నారు. విదేశాలలో ఎంబిబిఎస్ చదువుకొని వచ్చిన వారు భారత ప్రభుత్వం వారు నిర్వహించే అర్హత పరీక్ష ఉత్తీర్ణత చెందాలని, వారి డిగ్రీలు ఎంబిబిఎస్ కు మాత్రమే సమానమని ఎం.డి అని రాసుకోకూడదన హెచ్చరించారు. అలాగే ఫైర్ కు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు.

## అమాత్య కొలువులు స్థానిక ఎలక్షన్ నోటిఫికేషన్ లపై ఉన్న శ్రద్ధనిరుద్యోగులపై లేదు

## రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరికిరణ్ కుమార్

## సంవత్సరానికి రెండు లక్షలు ఉద్యోగాలు ఇస్తానన్న హామీ ఏమైంది

## జాబ్ క్యాలెండర్ ఇస్తానన్న ఆశ నిరాశగానే మిగిలింది.



నెల్లికుదురు జూన్20 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వానికి అమాత్య కొలువులపై స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ పై ఉన్న శ్రద్ధ నిరుద్యోగులపై లేదని,సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు ప్రకటిస్తామన్న హామి ఏమైందని తెలంగాణ రాష్ట్ర బీఈడీ అభ్యర్థుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరీ కిరణ్ అన్నారు.శుక్రవారం మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోకోటగిరి కిరణ్ మాట్లాడుతూఎన్నికల సమయంలో రాహుల్ గాంధీఅశోక్ నగర్ లో నిరుద్యోగులకుసంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామనిహామిఇవ్వడంతో నిరుద్యోగులు అందరూ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారని,అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఇచ్చిన హామీని మరవడం ఎంతవరకు సబబుఅని ప్రశ్నించారు.రాహుల్ గాంధీ పుట్టిన రోజు కానుకగా జాబ్ క్యాలెండర్ ఇస్తారన్న నిరుద్యోగుల కల,నిరాశ లాగానే మిగిలిపోయిందనిఅన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే గత పాలకులకు జరిగినవిధంగానే జరుగుతుందని హెచ్చరించారు.తెలంగాణ ఉద్యమం కంటే మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.జూలై 10 నుండి14 వరకుమహా పాదయాత్ర నిర్వహిస్తామనిఅన్నారు. బిఈడి సంఘఅభ్యర్థుల సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ పాండు,మారబోయిన గుంషావళి,కాటమల రాజు,భాస్కర్,బీఈడీ అభ్యర్థులు నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.







## మహిళా సంఘాలలో సభ్యులుగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి రుణాల మంజూరు...

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను పరిశీలించిన డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు..

కేసముద్రం,జూన్ 20, మేజర్ న్యూస్ (సూర్య): మహిళా ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని డిఆర్డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదన రాజు అన్నారు.శుక్రవారం కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని మండల సమాఖ్య సమావేశ మందిరంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం- 25 పురస్కరించుకొని జిల్లా సహకార శాఖ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన మండల సమాఖ్య మహిళా సభ్యురాళ్లతో సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, హార్టికల్చర్ అధికారి జినుగు మరియన్న హాజరయ్యా రు. ఈ సందర్భంగాజిల్లా సహకార అధికారి ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సహకార సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక చేయూతను అందించ డం,జ్యూట్ బ్యాగుల తయారీ, గోల్డ్ ప్రెస్ ఆయిల్ తయారీ, బేకరీల నిర్వహణ తదితర ఉత్పత్తుల యొక్క మార్కెటింగ్ చేయు విధానంపై అవగాహన కల్పించారు.ప్రస్తుతం మార్కెట్ లో డిమాండ్ కు అనుగుణంగా అనుకూలమైన ఉత్పత్తులను తయారుచేసి గొప్ప వ్యాపారవేత్తలుగా ఎదిగి దేశ అభివృద్ధిలో మహిళలు భాగస్వాములు కావాలని అన్నారు.డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు మాట్లాడుతూ... ప్రభుత్వం మహిళా సాధికారిత కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా అనేక పథకాలను ప్రవేశపెడుతుందని, అందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ పంపులను మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులు నిర్వహణ, సౌర విద్యుత్ కేంద్రాల ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మహిళా సంఘాలలో సభ్యులుగా ఉన్న లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం మహిళా సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి చర్యలు తీసుకుంటుందని, సభ్యులుగా ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డి.ఆర్.డి.ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు అన్నారు.దీంతో పాటు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల తో సమావేశం నిర్వహిం చారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగంగా పనులు పూర్తి చేయాలని సూచించారు.అనంతరం కేసముద్రం మండలం కల్వల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కుంట కౌసల్య ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం మార్కింగ్, భూమి పూజ కార్యక్రమం లో వారు పాల్గొన్నారు.సమావేశం అనంతరం జిల్లా హార్టికల్చర్ అధికారి జి.మరియన్న,ఆయిల్ ఫామ్ హార్టికల్చర్ పంటలపై మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులకు అవగాహన కల్పించి పంటలు పండించి ఆర్థిక అభివృద్ధి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్,డిపిఎం నళిని, ఏపిఎం రాజీవ్ , మండల సమాఖ్య సిబ్బంది అమృత, సోఫియా,ఉమా,వెంకట నారాయణ, శ్రీనివాస్, వెంకటరమణ,పరుశు రాంస్థానిక పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ నేతలను నిలదీయండి

## స్థానిక సంస్థల ఎన్నికల కోసమే పల్లెబాట

## ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారది జర్నలిస్ట్ లు

## జర్నలిస్ట్ లను బెదిరించడం అప్రజాస్వామికం

## తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు ఇప్ప పృథ్వి రెడ్డి



దేవరుప్పుల జూన్ 20 మేజర్ న్యూస్ (సూర్య):రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టడానికే పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి పల్లెబాట కార్యక్రమం చేపట్టారని తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు ఇప్ప పృథ్వి రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను గాలికి వదిలేశారని, హామీల అమలులో ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందిందని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో రెండు సార్లు రైతుబంధు ఎగ్గొట్టారని, కౌలు రైతులు వ్యవసాయ కూలీలకు రూ. 15 వేలు ఇస్తామన్న హామీని తుంగలో తొక్కారన్నారు. నాలుగు వేల రూపాయలకు పెంచుతానన్న వృద్ధాప్య పించన్లు పెంచకపోగా సకాలంలో ఇవ్వకపోవడంతో వృద్దులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్థానిక ఎన్నికల కోసం తూతూ మంత్రంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులు జరిపారని మెజారిటీ గ్రామాల్లో అర్హులకు ఇండ్లు రాలేదన్నారు. మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు హామీ ఇచ్చిన నెలకు 2500 రూపాయలు, యువత - నిరుద్యోగులకు ఇస్తానన్న రాజీవ్ యువ వికాసం సహా అన్ని పథకాలను ప్రభుత్వం అటకెక్కించిందని అయన విమర్శించారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో వీటినుండి ప్రజల దృష్టి మార్చడానికి, మభ్యపెట్టడానికి కాంగ్రెస్ నేతలు పల్లెబాట కార్యక్రమం చేపడుతున్నారన్నారు. పల్లెబాట పేరుతో గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రజలు ఆరు గ్యారంటీలపై నిలదీయాలని పిలుపునిచ్చారు. అత్యధిక మెజారిటీతో గెలిచి అత్యల్ప సమయంలో అత్యంత ప్రజావ్యతిరేకతను మూటకట్టుకున్న నియోజకవర్గం పాలకుర్తి నియోజకవర్గం అని ఈ సందర్భంగా ఇప్ప పృథ్వి రెడ్డి పేర్కొన్నారు.

**జర్నలిస్టులను బెదిరించడం అప్రజాస్వామికం**

వృత్తి ధర్మాన్ని పాటిస్తూ వార్తలు రాస్తున్న జర్నలిస్టులను ఝాన్సీ రెడ్డి బెదిరించడం అప్రజాస్వామికం అని, తీవ్రంగా ఖండిస్తున్నట్టు పృథ్వి రెడ్డి పేర్కొన్నారు. రాజకీయ, సామాజిక కార్యక్రమాలకు జర్నలిస్టులు రావొద్దనే చెప్పే హక్కు ఎవరికీ ఉండదని, ఎవరి ఆహ్వానమూ అవసరం లేదని వార్తలు రాయడం జర్నలిస్టుల బాధ్యత అని ఝాన్సీ రెడ్డి తెలుసుకోవాలన్నారు.